# India - Sweden Virtual Summit

March 05, 2021

---

# భారత్ – స్వీడన్ వర్చువల్ సదస్సు

మార్చి 05, 2021

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు కింగ్‌డమ్ ఆఫ్ స్వీడన్ ప్రధాన మంత్రి గౌరవనీయ స్టెఫన్ లాఫ్‌వెన్ నేడు వర్చువల్ సదస్సులో పాల్గొన్నారు. ఇందులో వారు ద్వైపాక్షిక అంశాలు అలాగే పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు బహుళపక్ష అంశాల గురించి చర్చించారు.

మార్చి 3న జరిగిన హింసాత్మక దాడి నేపథ్యంలో స్వీడన్ ప్రజల పట్ల ప్రధాని మోదీ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవడం కోసం ప్రార్థించారు.

మొట్టమొదటి భారత్-నార్డిక్ సదస్సు కోసం 2018లో జరిపిన తన స్వీడన్ పర్యటనను, అలాగే గౌరవనీయ స్వీడన్ రాజు మరియు రాణి 2019 డిసెంబర్‌లో జరిపిన భారత్ పర్యటనను ప్రధాన మంత్రి మోదీ ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు.

భారత్ మరియు స్వీడన్‌ల మధ్య దీర్ఘకాలంగా నెలకొన్న సన్నిహిత సంబంధాలు అనేవి సహకారాత్మక ప్రజాస్వామ్య విలువలు, న్యాయ పాలన, బహుళపక్ష వాదం, సమానత్వం, భావ ప్రకటన స్వేచ్ఛ, మరియు మానవ హక్కుల పట్ల గౌరవం ఆధారంగా రూపుదిద్దుకున్నాయని ఇరువురు నాయకులు నొక్కిచెప్పారు. బహుళపక్ష వాదం, నిబంధనల ఆధారిత అంతర్జాతీయ క్రమం, ఉగ్రవాద నిరోధం అలాగే శాంతి మరియు భద్రతల కోసం తమ బలమైన నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు. యూరోపియన్ యూనియన్ మరియు ఈయూ దేశాలతో భారత్ భాగస్వామ్యం దినదినాభివృద్ధి చెందుతుండటాన్ని కూడా వారు గుర్తించారు.

భారత్ మరియు స్వీడన్‌ల మధ్య ప్రస్తుతం జరగుతున్న విస్తృత స్థాయి సంప్రదింపులను ఇరువురు నేతలు సమీక్షించారు, అలాగే 2018లో ప్రధాన మంత్రి మోదీ స్వీడన్ పర్యటన సందర్భంగా అంగీకరించిన ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక మరియు ఉమ్మడి నవకల్పన భాగస్వామ్యం అమలు తీరు పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యాల నిబంధనల ప్రకారం థీమ్‌లను మరింత వైవిధ్యభరితంగా తీర్చిదిద్దే అవకాశాలను వారు అన్వేషించారు.

అంతర్జాతీయ సౌర కూటమి (ఐఎస్ఏ)లో చేరడానికి స్వీడన్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రధాన మంత్రి మోదీ స్వాగతించారు. భారత్-స్వీడన్ ఉమ్మడి కార్యక్రమంలో సభ్యత్వం పెరుగుతుండటాన్ని కూడా నాయకులు గమనించారు. న్యూయార్క్‌లో 2019 సెప్టెంబర్‌లో జరిగిన ఐక్య రాజ్యసమితి (యూఎన్) వాతావరణ కార్యాచరణ సదస్సు సందర్భంగా ఈ పరిశ్రమలో మార్పుపై ఏర్పాటైన నాయకత్వ బృందాన్ని (లీడ్ఐటీ) ప్రారంభించారు.

వ్యాక్సినేషన్ కార్యక్రమం సహా కోవిడ్-19 పరిస్థితిపై కూడా ఇరువురు నాయకులు చర్చించారు. అలాగే, అన్ని దేశాలకూ కూడా అత్యవసరంగా మరియు అందుబాటు ధరల్లో అందించే విధంగా వ్యాక్సిన్ సమానత్వం ఆవశ్యకతను కూడా వారు నొక్కిచెప్పారు.

**న్యూఢిల్లీ**
**మార్చి 05, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.